**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.25-12-2019.**

## ప్రకాశం బ్యారేజి వద్ద ధర్నా కార్యక్రమానికి పోలీసు అనుమతి లేదు

రాష్ట్ర హైకోర్టు తరలింపు ప్రక్రియకు వ్యతిరేకంగా పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల యునైటెడ్ అడ్వకేట్ యాక్షన్ కమిటీ వారు ది.23.12.19వ తేదీ నుండి ది.27.12.19వ తేదీ వరకు పలు నిరసన కార్యక్రమాలకు పిలుపున్విడం జరిగింది. ఇందులో భాగంగా రైతులు మరియు రాజకీయ నాయకులతో కలసి ది.26.12.2019వ తేదీన ప్రకాశం బ్యారేజి వద్ద చేయతలపెట్టిన ధర్నా కార్యక్రమానికి పోలీసు శాఖ అనుమతి లేదు.

విద్య, వైద్య, ఉద్యోగ మరియు వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి నిత్యం ప్రకాశం బ్యారేజి మీదుగా అనేక మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ధర్నా కార్యక్రమం వలన అక్కడ విపరీతమైన ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతారు. ముఖ్యంగా ప్రకాశం బ్యారేజి పురాతనమైన కట్టడం అయినందున ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంది.

ప్రజాస్వామ్యబద్ధంగా జరిపే వివిధ కార్యక్రమాలకు, ప్రజాఉద్యమాలకు పోలీసు శాఖ ఎప్పుడూ సహకారం అందిస్తుంది. కానీ ఆయా కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాలు శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా మరి ముఖ్యంగా సామాన్య ప్రజాజీవనానికి ఇబ్బందులు కలిగించకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్నాచౌక్ వద్ద ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరుతున్నాము.

కావున ది.26.12.2019వ తేదీన 5 జిల్లాల యునైటెడ్ అడ్వకేట్ యాక్షన్ కమిటీ వారు ప్రకాశం బ్యారేజి వద్ద పోలీసువారి అనుమతులు లేకుండా జరుప తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో ఎవ్వరూ పాల్గొనవద్దని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తుంది. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్-144 సి.ఆర్.పి.సి. ఉత్తర్వులు ది.01.12.2019వ తేదీ నుండి ది.15.01.2020వ తేదీ వరకు మరియు సెక్షన్-30 పోలీస్ యాక్ట్ ది.31.12.2019వ తేదీ వరకు అమలులో ఉన్నవి. కావున పై ఉత్తర్వులను ఉల్లంఘించి, అనుమతులు లేకుండా ధర్నా కార్యక్రమంలో పాల్గొను వారి పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడమైనది.

-- xx --